విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 14, జులై - 2024 | 8 పేజీలు

వైయస్సార్ జిల్లా యస్పీగా హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర కడప బ్యూరో : వైయస్సార్ జిల్లా కొత్త ఎస్పీ గా హర్షవర్ధన్ రాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తూ వచ్చిన ఎస్పీ సిద్ధా ర్థ కౌశల్‌ను డిజిపి కార్యా లయంలో రిపోర్ట్ చేసుకోవా లని సూచించింది.ఇక్కడికి బదిలీ అయిన హర్షవర్ధన్ రాజు కడప నుండి వేరైనా విభజిత అన్నమయ్య జిల్లా మొదటి ఎస్పీగా పని చేశారు. ఆ తర్వాత తిరుపతిలో పనిచేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఆయనను వైఎస్ఆర్ జిల్లా ఎస్పీగా బదిలీ చేయడం జరిగింది. ఇక్కడున్న సిద్ధార్థ కౌశల్ జిల్లా వివాద రహితుడుగా పని చేశారు. ఎన్నికల్లో కూడా సమర్థవం తంగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

అన్నమయ్య జిల్లా ఎస్పీగా విద్యాసాగర్ నాయుడు

విశాలాంధ్ర-రాయచోటి :అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా విద్యాసాగర్‌నాయుడును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన విశాఖ డిసిపి గ్రేహౌండ్స్ కమాండర్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. అన్నమయ్య జిల్లా పని చేస్తున్న ఎస్పీ కృష్ణారావు కోనసీమకు బదిలీ అయ్యారు.

ప్రజలు మెచ్చే పాలన

కడప స్టీల్ ప్లాంట్‌తో యువతకు ఉపాధి

అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో అవినీతి, కక్ష సాధింపు ధోరణితో పాలన చేశారని ఎన్డీఏ కూటమి అధికారంలోకిరావడంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలు మెచ్చే పాలనను అందిస్తామని అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక కోనేటి కాల్వ వీధిలో గల కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ నాయుడు మాట్లాడుతూ గడిచిన ఎన్నికలలో కడప జిల్లాలో ప్రజలు ఇచ్చిన తీర్పు చూస్తే బద్వేలు, పులివెందుల మినహా ఎన్డీఏ కూటమి సభ్యులు విజయం సాధించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. మాజీ ఎంపీ వివేకానందా రెడ్డి హత్య కేసులో ఉన్న అవినాష్ రెడ్డిపై కూడ వ్యతిరేకత ఉన్నప్పటికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన షర్మిళ లేకపోతే ఎంపీ సీటు కూడ టీడీపీ గెలిచేదని జోష్యం చెప్పారు. వ్యాపార రంగంలో రెండవ బాంబేగా పేరు పొందిన ప్రొద్దుటూరును గత 5సంవత్సరాల వైసీపీ పాలనలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న రాచమల్లు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారన్నారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, జూదం లాంటి వాటిని పెంచి పోషించడమే కాకుండా ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాలలో ఉన్న భూములను బెదిరించి అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని అన్నారు. అలాంటి వాళ్లు మా దృష్టికి తెస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తిరిగి వారి భూములను వారికి వచ్చేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. నందం సుబ్బయ్య హత్యకేసును సీబీఐ ద్వారా విచారణ జరిపించి హత్య కేసులో ముద్దాయిలను

2

రాయచోటిలో రియల్ ఎస్టేట్ ధమాల్..- బ్రోకర్ల మాయాజాలం.?!

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా కుప్ప కూలింది అన్నమయ్య జిల్లా ప్రకటన వెలువడిన వెంటనే రాత్రికి రాత్రే బ్రోకర్ల మాటలతో కొనుగోలుదారులు కోటీశ్వరులం అయిపోవచ్చుని కలలు కని లక్షలు విలువ చేసే భూములకు కోట్ల రూపాయలు పెట్టి కొన్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటి ప్రకటించడంతో కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయం ఇంకా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వచ్చాయి. పరిపాలన కూడా రెండు సంవత్సరాలు పూర్తయింది. అయితే జిల్లా రిబ్బన్ కటింగ్ చేసిన వెంటనే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆగిపోయింది. భూములకు మాత్రం భారీగా లాభాలు వస్తాయని భావించిన కొనుగోలుదారులకు మాత్రం భారీగా నష్టాలు సవి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. బ్రోకర్ల మాయాజాలానికి బలైన అభాగ్యులు తాము కొన్న భూములను ఇప్పుడే కొనే నాధుడే లేక మిగిలిన డబ్బు కట్టడానికి చేతుల్లో డబ్బు లేక లాభాల మాట దేవుడు ఎరుగు పెట్టిన పెట్టుబడి చేతికొస్తే చాలని కొనుగోలుదారులు ఎదురుచూస్తున్నారు. జిల్లా ఆవిర్భావంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారీగా పెట్టుబడులు పెట్టారు. రాయచోటి, తిరుపతి, మదనపల్లె, పీలేరు, కదిరి, అనంతపురం, పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కడప, రాజంపేట ప్రాంతాల నుంచి కూడా రాయచోటిలో రియల్ ఎస్టేట్‌కు పెట్టుబడులు పెట్టారు. సుమారు 17 మండలాలకు రాయచోటి అనువైన ప్రాంతం వ్యాపారాలు కూలి పనులు చదువు కోసం ఇలా బయట ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడుతుంటారు. ఈ నేపథ్యంలో రాయచోటిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతూ ఉంటుంది. దీనిని కొందరు బ్రోకర్లు సొమ్ము చేసుకుంటూ ఉంటారు. భూములకు ధరలు రాయచోటిలో ఉన్నంతగామే ప్రాంతాల్లో ఎక్కడ ఉండదంటే అతిశక్తి కాదేమో.

కోట్లు పెట్టి కొన్నవాళ్లు లబోదిబో..!

జిల్లా ఆవిర్భావం పరిపాలన మొదలయ్యే రెండు సంవత్సరాలు పూర్తయిన రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. అడిగే నాథుడు కరవయ్యారు. జిల్లా కంటే ముందు ఎకరాపు భూమి లక్షల్లో ఉన్నచోట్ల కోట్లకు చేరుకుంది. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తిరుపతి ప్రాంతాల నుంచి బయట వ్యక్తులు అప్పట్లో వచ్చారు. భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రోజుల్లో అనేక చేతులు మారిపోయాయి. లక్షల రూపాయలతో మొదలై కోట్లకు చేరి

నిలిచిపోయాయి. రాయచోటి నుంచి ఇటు గువ్వలచెరువు అటు వేంపల్లి ఇటు మదనపల్లె అటు పీలేరు వరకు ఎకరా కోటి రూపాయలు పైన ధర పలికింది. చివరికి డీకేటి పట్టా భూమి కూడా ఎకరా కోటి రూపాయలు పైన ధర పలికింది. రాయచోటి పట్టణం చుట్టుపక్కల ఎకరా ఐదు ఆరు కోట్ల వరకు ధర పలికింది. జిల్లా ఏర్పడిన అనంతరం ఎక్కడా రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతున్న ఆనవాళ్లు కనబడడం లేదు. మేము భూములు అమ్ముతాం అంటున్న ఎవరు కొనే వాళ్ళు లేరు. ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్ప కూలిపోయింది. చాలామంది వ్యాపారులు తమ దగ్గర ఉన్న డబ్బులు కంటే అధికంగానే అప్పులు చేసి ఆస్తులు కొన్నారు. ప్రస్తుతం ఆస్తులు విలువ రోజుకు రోజుకు వ్యాపారాలు లేక అవసరాల కోసం కొందరు కొన్న రేట్లు తగ్గించి అమ్ముతున్నారు. చాలామంది కేవలం టోకెన్ల మీద వ్యాపారాలు చేశారు. ఎంతో కొంత లాభం పెట్టుకొని అమ్మేస్తారు. ఇలా చేతులు మారిన ఆస్తులు డబ్బులు చెల్లించలేక వివాదములు పడుతున్నాయి. మొదట కొన్న వాళ్ల నుంచి చేతులు మారి చివరగా కొన్న వాళ్ళ దగ్గర వివాదమవుతున్నాయి. అగ్రిమెంట్లు టైం అయిపోయిన మూడు భాగాలు డబ్బు చెల్లించలేక మధ్యవర్తుల వద్ద పంచాయతీలు జరుగుతున్నాయి. కొన్ని పంచాయతీలు పోలీస్ స్టేషన్ వరకు కూడా వెళున్నాయి. అడ్డు అదుపు లేకుండా సాగిన రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జిల్లాలో అడ్డుకునే వ్యవస్థ లేకపోవడంతోనే ఈ సమస్యలు వస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

జిపిఎస్ అమలుపై రాజపత్రాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర -బద్వేలు : సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాజ పత్రాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం బద్వేలులోని స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రాజపత్రాలను దగ్ధం చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏళ్ల తరబడి ఉద్యోగ, ఉపాధ్యా యులు పోరాటాలు సాగిస్తున్నారన్నారు. గతంలో తాము అధికా రంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఉద్యోగుల అండదండలతో అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరిం చిందన్నారు. సిపిఎస్ రద్దు హామీ అమలుపై ఐదేళ్లు కాలయాపన చేసి ఎన్నికలకు ముందు సిపిఎస్ స్థానంలో జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. జిపిఎస్ అమలుపై ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో జీవో విడుదలలో జాప్యం చేశారని తెలిపారు. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైసిపి రూపొందించిన జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ పాత తేదీలతో రాజ పత్రాన్ని విడుదల చేయడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్లే మూల్యం చెల్లించుకుందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పోషించిన పాత్రను, నెల లోపే కూటమి ప్రభుత్వం మర్చిపోయినట్లు

2

గొర్రెల పెంపకం అభివృద్ధి చెందాలి :ఎంఎల్ఏ మాధవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గొర్రెల ఫార్మ్ ను ఎంతో అభివృద్ధి చెంది గొర్రెల పెంపకం మంచి లాబాలతో ముందుకు సాగాలని అలాగే డిడిఆర్ ఫార్మ్ ను శనివారం కడప ఎంఎల్ఏ మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప నగరం జ్యోతి కెమికల్ సరోజినీ నగర్‌లో ఓర్ల గంగాధర్ యాదవ్ డిడిఆర్ ఫార్మ్ స్థాపించడం ఎంతో శుభపరిణామం అన్నారు.అనంతరం డిడిఆర్ ఫార్మ్ అధినేత గంగాధర్ మాట్లాడుతూ దాదాపు ఐదు సంత్సరాలుగా ఈ ఫార్మ్ ను పెట్టాలని అనుకోవడం కోరిక అన్నారు. కానీ ఈ సంత్సరం పెట్టి ఫార్మ్ ను ఎంఎల్ఏ తో ప్రారంభిచడం ఎంతో సంతోషమన్నారు. ఇంకా నాలాంటి ఎంతో మంది ఇలాగే ఫార్మ్ పెట్టి అభివృద్ధి చెందాలని కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చే పాలన

(మొదటి పేజీ తరువాయి)

శిక్షించాలని కోరడం జరుగుతుందన్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో ఎవరైన ఇళ్ల నిర్మాణం చేపడితే రాచమల్లు బామ్మర్ది బంగారురెడ్డికి కప్పం చెల్లించాలని అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే పోలీస్ కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. కడప జిల్లాలో జరిగిన భూ అక్రమణలపై చర్యలకు ప్రభుత్వం ద్వారా కోరడం జరుగుతుందన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రంతోనూ, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలోని యువతకు ఉక్కు పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని బాధ్యతగా తీసుకుంటానన్నారు. గత ప్రభుత్వం లాగా కక్ష సాధింపు చర్యలకు తావు ఇవ్వకుండా కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందజేయడం ప్రజల మన్ననలు పొందడం కూటమి యొక్క ఆశయం అన్నారు.

జిపిఎస్ అమలుపై రాజపత్రాన్ని ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ లు కూటమి అధికారంలోకి వస్తే సిపిఎస్ స్థానంలో జిపిఎస్ కంటే మెరుగైన విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఈ ప్రభుత్వం పాత తేదీలతో అమలు చేసేందుకు రాజపత్రం విడుదల చేసిందంటే వైసిపి ప్రభుత్వ వారసత్వాన్ని పుణికి పుచ్చుకోవాలనుకుంటుందా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. కొలువుదీరిన నెలలోపలే ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ జిపిఎస్ అమలుపై రాజ పత్రాన్ని విడుదల చేయడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే రాజపత్రాన్ని ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 2017 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ను తక్షణమే అమలుచేసి 2003 డిఎస్సీ ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూస్తే పోరాటాలకు సన్నద్ధమవుతామని ఆయనే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివప్రసాద్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, అట్లూరు మండల అధ్యక్షుడు సి.కంచిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, ఎస్.మస్తాన్ వలి, ఎస్.ఎం.డి.గౌస్, వై.రామ్మోహన్, ఎం.గుర్రయ్య, కె.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగం పరిరక్షణకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలి

రైతు సంఘం రాష్ట్ర నాయకులు డి.రామానాయుడు పిలుపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో వ్యవసాయరంగం పరిరక్షణకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు డి రామానాయుడు, సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ ప్రధాన పార్టీ కార్యాలయం వద్ద ఈ నెల 29, 30, 31 జూలై 2024 న మూడు రోజుల పాటు జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమ్మేళనాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 7 దశాబ్దాలు దాటినా రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. రైతులు,కౌలు రైతులు గ్రామీణ చేతివృత్తుల దారుల పరిస్థితి దిగజారిపోయిందన్నారు. రుణ భారం పెరిగిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి రైతు ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మూడు నల్లచట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టె దుర్మార్గానికి పూనుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ ఉద్యమాలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కీలక భూమిక పోషించిందన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించలేదన్నారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నీరందించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య డ్యాం గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొట్టుకు పోయి రెండున్నర సంవత్సరాలైనా పట్టించుకోలేదని విమర్శించారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కిట్టప్ప, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:కేంద్ర ప్రభుత్వము వివిధ రకాల చేతి వృత్తులును ప్రోత్సాహించుటకు గత ఏడాది సెప్టెంబర్ 17 వ తేదీన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని, 18 రకాల చేతి వృత్తుల వారికి కులం తో సంబంధం లేకుండా ఈ పథకం నందు నమోదు చేసుకొన వచ్చని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన కలక్టరేట్ లో ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం నందు, గ్రామ స్థాయి లో సిఎస్సి కేంద్రాల లో ఉచితంగా నమోదు చేసుకొన వచ్చని తెలిపారు. చర్మ కారులు, చెప్పులు కుట్టే వారు, బట్టలు ఉతికే రజకులు, బట్టలు కుట్టే దర్జీలు, చేపలవల తయారీ దారులు, బొమ్మల తయారీ దారులు, పూల దండలు అల్లే వారు, కత్తులు తయారు చేయువారు,వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, క్షరకులు, తాపీ పని చేసేవారు, పడవల తయారీ, సంప్రదాయ బొమ్మల తయరి 'దారులు, బుట్ట/చాప/చీపుర్లునేసేవారు,శిల్పకళాకారులు కేంద్ర విశ్వ కర్మ యోజన పథకమునకు ఈ క్రింది అర్హతలు కలిగిన వారు అర్హులు అని తెలిపారు. 18 సంవత్సరాల కంటే ఎక్కవ వయస్సు కలిగి వారి పూర్వీకుల నుండి కుటుంబ వృత్తిగా చేస్తున్న హస్తకళాకారులు ఈ విశ్వ కర్మ క్రింద నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. ఎంపిక చేయు లబ్దిదారుడు కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం యొక్క క్రెడిట్ ఆధారిత పథకాల క్రింద రుణాలు పొంది ఉండ కూడదన్నారు. కుటుంబంలో ఒకరు మాత్రమే రిజిస్ట్రేషన్ కు అర్హులు, లబ్దిదారుల గుర్తింపునకు కులం తో సంబంధం లేదు. ఐ.డి కార్డు, సర్టిఫికెట్ ఇవ్వబడుననీ, ఆసక్తి కల వారికి 5-7 రోజుల శిక్షణ ఇవ్వబడునన్నారు. శిక్షణ సమయంలో రోజుకు రూ 500 ఇవ్వబడుననీ, రూ 15000/- ల విలువ కల టూల్ కిట్ ఉచితంగా ఇవ్వబడునన్నారు. మొదటి విడత 1లక్ష లోన్(18 నెలల రీ పేమెంట్), రెండవ విడత 2 లక్షల లోన్(30 నెలల రీ పేమెంట్) పై రుణానికి సంవత్సరానికి 5% వడ్డీ మాత్రమే వసూలు చేయబడునన్నారు. ఈ సదవకాశాన్ని అన్నమయ్య జిల్లాలోని కులవృత్తుల వారు అందరూ సద్వినియోగ పరచుకోగలరని కలెక్టర్ తెలిపారు.

నేడు కస్థూరమ్మ ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని పెదినేనికాలువ పంచాయతి సత్రం సమీపంలో వెలసిన కస్థూరమ్మ ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఓబులయ్య, ఎన్ ఆర్ ఐ కొమ్మూరి మల్లిఖార్జున రెడ్డి తెలిపారు. వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కంటి వైద్యులతో పాటు వివిధ రకాల వైద్యులు వైద్య శిబిరంలో వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు దాతల సహకారంతో బోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

In the court of the Hon'ble Principal District Judge, Kadapa.
M.V.O.P.No. 377/2023

Bramhadevuni Obulamma - Petitioner

V/S

S. Mahammad Jaffar, s/o Goreela Allabakash, Aged about 28 years, Muslim, Driver, R/o. D.No.21/299, Hyder khan street, Proddatur town, Kadapa Dist.

-Respondent No.3

Notice

ఇందు మూలంగా తెలియజేయడ మేమనగా, వాదికి పై ప్రతివాది యొక్క బొలేరో కారు యాక్సిడెంట్‌లో కలిగిన గాయములకు గాను, వాది, పై ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటీషను వాయిదా 5-8-2024వ తేదీన ఉన్నది. కావున పై ప్రతివాది 5-8-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టునందు వకీలు ద్వారా గానీ, లేక ఖుద్దున గానీ, హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెయును. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

ఎం.రామాంజనేయరెడ్డి
అడ్వకేట్, కడప

In the court of the Hon'ble Principal District Judge, Kadapa.
M.V.O.P.No. 360/2023

Thapeta Yellamma - Petitioner

V/S

A.V.Chandra Reddy s/o Ramachandra Reddy, Aged about 26 years, hindu, Driver, R/o D.No.1/99, Nedarapeta, RS Kondapuram (Vi&Po), & Mandal, Kadapa Dist

-Respondent No.3

Notice

ఇందు మూలంగా తెలియజేయడ మేమనగా, వాదికి పై ప్రతివాది కారును యాక్సిడెంట్‌లో కలుగజేసిన గాయములకు గాను, వాది, పై ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటీషను వాయిదా 5-8-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టునందు వకీలు ద్వారా గానీ, లేక ఖుద్దున గానీ, హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపు కోవలెయును. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

ఎం.రామాంజనేయరెడ్డి
అడ్వకేట్, కడప

In the Court of the Juniour Civil Judge Court Kamalapuram
I.A.No. 145/2024
O.S.No. 26/2024

C. Uthayaiah s/o Pedda Subbaiah, aged about 76 years, Vibharpuram Village of Kamala puram Mandal, Y.S.R (kadapa) District ...Petitioner/Plaintiff

V/S

1) 1) Kolimi Beedi, w/o Late Mabu Basha, aged about 40 years,
2) Kolimi Khader Basha s/o Late Mabu Basha, aged about 28 years, Both of residing at Vibharapuram Village of kamalapuram Mandal, Y.S.R. (kadapa) District ...Defendents.

Summons to Defendent

పై తెలిపిన వాది, ప్రతివాదులైన మీ పైన రాజశ్రీ కమలాపురం కోర్టు నందు మీపైన యాడింగ్ ఇంటీరియస్ ఇంజక్షన్ ఆర్డర్ పాస్ చేసియున్నారు. మీరు కోర్టుకు రానందువలన రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయడమేమనగా పై తేదిన 16.07.2024వ తేదిన ఉ॥ 10:00గం॥లకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గానీ రాజశ్రీ కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలుపుకొనవలయును. లేని యెడల మీపై పరోక్షముగా రాజశ్రీకోర్టు వారు తీర్మానించబడును.
వాయిదా 26.07.2024వ తేది ఉ॥ 10:00 గం॥లకు హాజరు కావలెయును.

B. PUSHPA RAJU, B.A., B.L.,
ADVOCATE & NOTARY
KAMALAPURAM

In the Court of the Juniour Civil Judge Court Kamalapuram
O.S.No. 83/2023

Paidela Eswar Reddy s/o P.Rami Reddy, aged about 50 years, Vibharpuram Village of Kamala puram Mandal, Y.S.R (kadapa) District ...Petitioner/Plaintiff

V/S

1) Hiragandla Shaik Kareemulla @ Hiragandla Kreemulla, s/o Dastagiri, aged about 55 years, residing at Vibharapuram Village of kamalapuram Mandal, Y.S.R. (kadapa) District ...Defendent.

Summons to Defendent

పై తెలిపిన వాది, ప్రతివాదులైన మీ పైన రాజశ్రీ కమలాపురం కోర్టు నందు మీపైన ప్రామసరి నోట్ డబ్బు బాకీ వసూలు పైన పై తెలిపిన రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయడమేమనగా పై తేదిన 26.07.2024వ తేదిన ఉదయం 10:00గం॥లకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గానీ రాజశ్రీ కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా అభ్యంతరములు వున్నయెడల తెలుపుకొనవలయును. లేని యెడల మీపై పరోక్షముగా రాజశ్రీకోర్టు వారు తీర్మానించబడును.
వాయిదా 26.07.2024వ తేది ఉ॥ 10:00 గం॥లకు హాజరు కావలెయును.

B. PUSHPA RAJU, B.A., B.L.,
ADVOCATE & NOTARY
KAMALAPURAM

కుష్టువ్యాధి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

18 నుంచి ఆగష్టు 2 వరకు కుష్టువ్యాధి పక్షోత్సవాలు

విశాలాంధ్ర–మదనపల్లి: కుష్టువ్యాధి నిర్మూలన కు అందరూ కృషి చేయాలని మదనపల్లె సర్వజన బోధనాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజు తెలిపారు. శనివారం బోధనాస్పత్రిలో కుష్టువ్యాధి పక్షోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ కుష్టు వ్యాధి లక్షణాలను వివరించారు. చర్మంపై స్పర్శలేని, నొప్పి లేదా దురద లేని మచ్చలు, చర్మంపై ఎర్రని లేదా రాగి రంగు మచ్చలు,చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు, కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం, కనుబొమ్మల మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం లక్షణాలు ఉంటే కుష్టువ్యాధి కి గురవుతున్నట్లు గుర్తించాలన్నారు. ఇంకానొప్పిగా ఉన్న నరములు, చేతులు, పాదాలు, నరాలయందు తిమ్మిర్లు కలిగి ఉండడం,అరిచేతులు, కాళ్ళ పాదాలు స్పర్శలేకపోవడం మరియుపొడిబారిపోవడం, చేతులు, పాదాలయందు నొప్పి తెలియని గాయాలు లేదా పుండ్లు కూడా వ్యాధి సంభవించే ముందు కలిగే లక్షణాలని తెలిపారు.చేతివేళ్ళు, కాలివేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం,చల్లని లేదా వేడి వస్తువులు గుర్తించలేకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోయిముణికట్టు లేక మడమను పైకి లేపలేకపోవటం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చని తెలిపారు.అంగవైకల్య నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎండిటి చికిత్స తోకుష్టు వ్యాధి పూర్తిగా నయమగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో కుష్టువ్యాధి చికిత్సకు మందులు ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ నెల 18 నుంచి వైద్య సిబ్బంది గడప, గడపకు వెళ్లి కుష్టువ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే గుర్తించాలన్నారు. ప్రజల్లో వ్యాధిఇ లక్షణాలపై, చికిత్సల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిపిఎంఓ వేణుగోపాల్, ఆర్ఎంఓ డాక్టర్ ప్రసాద్ రాజు, నర్సింగ్ సూపరింటెండెంట్ లు మంజు, నాగశ్రీ, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర– మదనపల్లి: మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లే అవుట్ నందు ఉన్న వివేకానంద మున్సిపల్ హై స్కూల్ నుండి 11 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు. వీరందరూ ఇడుపులపాయ, శ్రీకాకుళం, నూజివీడు ట్రిపుల్ ఐటీ కాలేజిలల్లో చేరనున్నారు. ఎంపికైన వారిలో దీక్షిత, హేమమాలిని, ఖ్యాతి శ్రీ, లక్ష్మి, మహర్షిక, హరిత, తేజవర్ధన్, గణేశ్వరి, రాకేష్, రాగిణి, ధనలక్ష్మి లు ఉన్నారు. ఎంపికయిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర బాబు, వార్డు కౌన్సిలర్ శివయ్య, ఉపాధ్యాయులు శుభాభినందనలు తెలిపారు.

జిపిఎస్ అమలు జివో విడుదలను విరమించుకోవాలి

ఆర్ వి రమణ ఎస్టియు రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర–మదనపల్లి : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని ,ఇప్పుడు బ్యాక్ డేట్ తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని ఆర్ వి రమణ ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఒక ప్రకటనలో ఖండించారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం. అధికారులు ఉద్యోగ ఉపాధ్యాయులను మోసపుచ్చటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని ,తక్షణం పాత పెన్షన్ ని పునరుద్దరించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్దరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు...

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర– మదనపల్లి: రెండవ శనివారం అయినందున మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి నడుపు తున్న విద్యాసంస్థల కు వెళ్లి ఏ ఐ ఎస్. ఎఫ్ ఐ ఎప్పు. ర్యంలో సెలవు ఇప్పించడం జరిగింది. లిఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను యదేచ్ఛగా తిక్రమిస్తూ ప్రవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలు సెలవు దినాలలో కూడా విద్యాసంస్థలను నడిపిస్తూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి ప్రాణాలు తీసే వరకు తీసుకెళ్తున్నారు ప్రతి ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు అంతేకాకుండా మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థి యొక్క ప్రతిభను బట్టి అధిక మొత్తంలో వసూలు చేయడం కార్పొరేట్ విద్యాసంస్థలకు అన్వాయితీగా మారిందని అన్నారు. సెలవు దినాలలో విద్యార్థులకు మానసిక స్వేచ్ఛని లేకుండా చేస్తున్నటువంటి ఆ లిథిల్లీ పబ్లిక్, శ్రీ వేద, దీక్ష, వశిష్ఠలి విద్యా సంస్థల పైన విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు స్వతంత్రం వచ్చి చాల సంవత్సరాలు అయినప్పటికీ విద్యార్థికి మాత్రం ఈ కార్పొరేట్ విద్యాసంస్థల నుండి స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. ఇలాంటి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు, మదనపల్లి నియోజకవర్గ విద్యాశాఖ అధికారులకు డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలా లేనిపక్షంలో వామ పక్ష విద్యార్థి సంఘాలుగా ఇంకా పెద్ద ఎత్తున విద్యార్థులు కలుపుకొని ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిఫ్, ఆఫ్రిద్, హమీద్, సమీర్ ,గణేష్ నాయకులు జైద్, ఫరూక్, సూర్య, జేశ్వంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అమరనాథరెడ్డి సేవలు ఆదర్శనీయం

నివాళులర్పించిన శాసనసభ్యులు నల్లారి



విశాలాంధ్ర– పీలేరు :– స్వర్గీయ మాజీ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి సేవలు ఆదర్శనీయమని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కొనియాడారు.తన తండ్రి అమర నాద రెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా కలికిరి పట్టణంలో రైతు మార్కెట్ యార్డ్ దగ్గర కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అయన మాట్లాడుతూ వాయల్పాడు నియోజకవర్గం నుండి 1962 తొలిసారిగా ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా పోటీ చేసి విజయం సాధించారని అన్నారు.ఆ క్రమంలోనే 1972,1978,1985లలో కూడా అదే నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలుపొంది,మొత్తం నాలుగు సార్లు శాసన సభ్యులుగా ఎన్నిక య్యారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు మర్రిచెన్నారెడ్డి,అంజయ్య, భవనం వెంకట్రామిరెడ్డి హయాంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా తన రాజకీయ ప్రయాణం కొన సాగించారని అన్నారు.పీలేరు నియోజకవర్గ స్థాయిలో టీడీపీ బిజెపి, జనసేన శ్రేణుల ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు.అనంతరం కలికిరి రైతు మార్కెట్ యార్డ్ లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి,జనసేన,కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గ్రామ సభలు

విశాలాంధ్ర–రామసముద్రం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులకు శనివారం నుండి రామసముద్రం మండలంలో గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. 2023 ఏప్రిల్ ఒకటి నుండి 2024 మార్చి 31 వరకు చేసిన పనులకు సామాజిక తనిఖీ లు జరిగాయి దీంతో గ్రామసభలు ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం ఐదు కోట్ల 90 లక్షల రూపాయలకు పనులు జరిగినట్లు ఏపీవో గౌరీ శంకర్ తెలిపారు. శనివారం మండలంలోని పెద్దకురపల్లి పంచాయితీలోని తిరుమల రెడ్డి పల్లి సచివాలయంలో గ్రామ సభ జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప నాయుడు ఎంపీటీసీ రెడ్డప్ప పంచాయతీ సెక్రెటరీ సాంబమూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ గణేష పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి రాష్ట్రస్థాయి ప్రతిభ

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ గత ఏడాదే ఆరు బ్రాంచ లతో ప్రారంభమైంది. అందులో మొదటి బ్యాచ్ కు చెందిన "కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్" బ్రాంచ్ కి చెందిన పి. అనంతసేన టెక్నికల్ బోర్డ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించిన మొదటి సంవత్సరం పరీక్షలో (1054/1100) 96% మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాడు. ఈ సందర్భంగా విద్యార్థి అనంతసేన మాట్లాడుతూ మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. గురుమూర్తి రెడ్డి సహాయ సహకారాలు, బోధనా సిబ్బంది అందించిన నాణ్యమైన విద్య వల్లే తాను 96% మార్కులు సాధించగలిగానని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్ లోనే "కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్" బ్రాంచ్ విద్యార్థి 96% మార్కులు సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా, డి.హిరేహాల్ మండలం, మురడి గ్రామానికి చెందిన విద్యార్థి ఇంతటి విజయం సాధించినందుకు తమ పాలిటెక్నిక్ కు గర్వకారణమని తెలిపారు. విద్యార్థి అనంతసేన కు మరియు మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ బోధనా, బోధనేతర సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు. ఇంకా గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో చేరితే డిప్లమా పూర్తి అయిన విద్యార్థులకు ఉద్యోగ కల్పనకు తోడ్పడుతామని, అలాగే బీటెక్ లో చేరుటకు ఈసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్ కూడా ఇస్తామని తెలిపారు.

వెటర్నరీ ఏహెచ్ఏలకు వారి నైపుణ్యత గుర్తించడానికి వీక్లీ టెస్ట్

వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ శివ శంకర్

విశాలాంధ్ర– సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం పశు వైద్యశాలలో శనివారం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సిద్దవటం, అట్లూరు పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఏహెచ్ఏలకు వారి నైపుణ్యత పెంచడానికి వీక్లీ టెస్ట్ నిర్వహించామని, వెటర్నరీ పశువైద్యంలో ఉన్న పలు అంశాలపై క్షుణ్ణంగా వారికి అవగాహన కలిగే విధంగా వీక్లీ టెస్ట్ నిర్వహించామని పెద్దపల్లి పశువైద్యశాల వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ శివశంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు సిద్దవటం మండలాల్లో పశు వైద్యశాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏ హెచ్ ఏ ఉద్యోగులకు వీక్లీ ఎగ్జామ్ నిర్వహించామని వారిలో ఉన్న నైపుణ్యత పెంచడానికి తద్వారా పల్లె ప్రాంతాల్లో పాడి పశువుల రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా నైపుణ్యత పెంచడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ శివ శంకర్ తెలియజేశారు. పల్లె ప్రాంతాల్లో ఉన్న పాడి పశువుల రైతుల పట్ల ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం మార్పు చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణ మధ్యలోకి మార్పు చేయాలని టీడీపీ నాయకుడు జయచంద్రారెడ్డి కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వేంపల్లెకు సంబంధించి రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గ్రామం బయట ఉందన్నారు. ఎలాంటి రక్షణ, భద్రత లేకుండా ఉందన్నారు.రిజిస్ట్రర్ల కోసం ఎంతో మంది వెళుతుంటారన్నారు. అది జనసంచారం లేని ప్రాంతం కావడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ముఖ్యంగా రిజిస్ట్రర్ చేయించుకునేందుకు లక్షలాది రూపాయలు అక్కడికి తీసుకెళ్లాల్సి ఉందన్నారు. ఇందులో మహిళలు వెళ్లాలంటే సరైన రక్షణ లేదన్నారు. దీంతో ఏదైనా ఉపద్రవం సంబవించకముందే ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణ మధ్యకానీ లేదా ఖాళీగా ఉన్న సచివాలయ భవనంలోకి మార్పు చేయాలని జయచంద్రారెడ్డి కోరారు. ఆ మేరకు తాను ప్రభుత్వానికి తెలియజేస్తానని ఆయన వెల్లడించారు.

రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తానియా రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. తానియా రెస్టారెంట్ ప్రారంభోత్సవం సంద ర్భంగా యజమాని పుల్లగూర వెంకటరమణ ఆహ్వానం మేరకు శనివారం ప్రసాద్ బాబు హాజరై అక్కడ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని యజమానికి తెలియజేశారు. శుభ్రత పాటించాలని తెలిపారు. రెస్టారెంట్‌కు వచ్చే ప్రజలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి నాణ్యత పాటించడం వలన వ్యాపారరంగంలో అభివృద్ధి చెందాలన్నారు.

బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని డిఎంకి వినతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి వడ్లపల్లి నాయుని వారి పల్లి సాయంత్రం 6:30 గంటలకుబస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు రాయచోటి డిపో మేనేజర్ ధనుంజయకు శనివారం వినతి పత్రం అందించారు. గతంలో ఈ సమయంలో బస్ సర్వీస్ ఉండేదని ఇటీవల దీన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మార్గంలో ఆటోలు కూడా తిరగకుండా ప్రయాణికులు అడ్డుకుంటున్నట్లు తెలిపారు. కరోనా తరువాత కొన్ని రోజులు సర్వీస్ ని పెట్టి కలెక్షన్ రాలేదని బస్ సర్వీస్ రద్దు చేయడం బాధాకరమన్నారు. సాయంత్రం 3:40 గంటల నుండి రాత్రి 8:30 గంటల మధ్య రోజు వారి కూలీలు విద్యార్థులు ప్రయాణికులు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. రాయచోటి డిపో పరిధిలో కలెక్షన్ రాని ఎన్నో పల్లెలకు, నేటికీ సర్వీసులు నడుపుతున్నారని రాయచోటి డిపో పరిధిలోని వడ్లపల్లి నాయిని వారి పల్లి బస్ సర్వీస్ ఒకప్పుడు టాప్ మోస్ట్ కలెక్షన్ వచ్చే సర్వీస్ అని గుర్తు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు.

వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకోవాలి - సిపిఐ

చెన్నంపల్లిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిలో సిపిఐ బృందం పర్యటన

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మండలం చెన్నంపల్లి పొలం సర్వేనెంబర్1580 1809 1567 ప్రభుత్వ భూమిలో రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు నాటితే అధికారులు నాటిన బోర్డును సైతం పక్కన పడేసి భూ కబ్జాదారులు రోడ్లు వేసి రాళ్లు నాటి కంచ వేయడానికి ప్రయత్నం చేస్తుంటే రెవిన్యూ అధికారులు నిద్రపోతున్నారా అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడగ వెంకటరమణ బద్వేల్ మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు అధికారులను ఘాటుగా విమర్శించారు. శనివారం భాకరాపేట సమీపంలోని చెన్నంపల్లి పొలం కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిలో సిపిఐ ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఈ సర్వే నెంబర్లలో కొంతమంది భూమిని దున్ని మట్టి తోలుతూ వారి స్వాధీనంలో ఉండగా కొంతమంది చుట్టూ కంచె వేసుకొని ప్రభుత్వం హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ వాటిని తీసి పక్కన పడేస్తూ వారి అహంకారాన్ని ప్రదర్శిస్తుంటే, రెవిన్యూ అధికారులు వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుండడంలో ఆంతర్యం ఏమిటని వారన్నారు. వైసీపీ నాయకుల భూ కబ్జాల వెనుక రెవెన్యూ అధికారుల హస్తం ఉందని వారి లోపాయి గారి ఒప్పందంతోనే అధికారులను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకుని కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకోకపోవడంలో రెవెన్యూ అధికారుల వాటా ఎంత ?అని సూటిగా రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు అంతేకాకుండా పైన తెలపబడిన చెన్నంపల్లి పొలం సర్వే నెంబర్లు లో వైసీపీ నాయకుల ఆక్రమణకు గురైనటువంటి ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని బయనపల్లె చెరువు కూడా కబ్జాకు గురైందని బయనపల్లె చెన్నంపల్లె కలయికతో ఉన్న బయనపల్లె చెరువు

చెరువు తట్టు పోరంబోకులో కట్టినటువంటి కట్టడాలను తొలగించి పూర్తిస్థాయిలో చెరువును బౌండరీ వేసి రాళ్లు నాటాలని ప్రభుత్వ భూమిని కబ్జా చేసినటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పైన తెలపబడిన సర్వే నెంబర్లకు సంబంధించిన ప్రభుత్వ భూమిలో పేదలను సమీకరించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహిస్తామని రెవిన్యూ అధికారులకు హెచ్చరిక జారీ చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య మహిళా సంఘం ఏరియా కార్యదర్శి విజయమ్మ డిహెచ్పిఎస్ పట్టణ కార్యదర్శి మునిరత్నం శాఖ కార్యదర్శి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హత్యా దినంగా మోడీ ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీఎండీ నజీర్ ఆహ్మద్



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జూన్ 25ను రాజ్యాంగ హత్యా దినంగా ప్రధాని మోడి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పీఎండీ నజీర్ ఆహ్మద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది మోడి ప్రభుత్వ వైఖరి అని, బయట నుండి గాని, అంతర్గతంగా గాని దేశ భద్రతకు ప్రమాదం పొంచి ఉన్నప్పుడు ఎమర్జెన్సీని ప్రకటించవచ్చని భారత రాజ్యాంగం ఆర్టికల్ 352లో స్పష్టంగా పేర్కొనబడిందని అన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారం 1962 చైనా దురాక్రమణ సంధర్భంగా ఎమర్జెన్సీ ప్రకటించబడిందని, పరిస్థితి చక్కబడ్డాక ఎమర్జెన్సీని ఎత్తివేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా రాజకీయ, సామాజిక అశాంతి, ఆర్థిక సవాళ్లు, అంతర్గత అలజడి కారణంగా 1975 జూన్ 25న నాటి భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఎమర్జెన్సీ ప్రకటించారని అన్నారు. ఇందిరమ్మ ఎమర్జెన్సీని విధించడం, ఎన్నికలు నిర్వహించడం, ఎమర్జెన్సీని ఎత్తివేయడం ఇవన్ని కూడ రాజ్యాంగంలోని 352 ఆర్టికల్ ప్రకారమే జరిగాయి. అలాంటప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేసినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఐటి, ఈడి, సీబీఐ, ఎన్ఐఏ, ఎలక్షన్ కమీషన్, మీడియా, న్యాయ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకొని మోడి రోజు రాజ్యాంగాన్ని హత్య చేస్తోంది. ఆ ప్రకారంగా చూస్తే మోడి పాలనలో జనవరి 1 నుండి డిసెంబర్ 31వరకు ప్రతి రోజును రాజ్యాంగ హత్యా దినంగా, హత్యా దివస్‌గా ప్రకటించాల్సి వస్తుందన్నారు.

జిపిఎస్ విధానం అమలుపై విడుదల చేసిన గెజిట్‌ను వెనక్కి తీసుకోవాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ విధానం జిపిఎస్ ను అమలు చేస్తూ నిన్నటి రోజున వెలువరించిన గెజిట్ ను రద్దు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఆ మేరకు ప్రకటనను శనివారం మీడియాకు విడుదల చేసింది. ఆ వివరాలిలావున్నాయి. గత పభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చి దానికంటే మెరుగైన విధానమని పేరు పెట్టి గ్యారంటీ పెన్షన్స్ స్కీమ్ విధివిధానాలను రూపొందించడం జరిగింది, ఆ తర్వాత సీపీఎస్ విధానాన్ని అమలు చేస్తూ పూర్వ ఆర్థిక కార్యదర్శి రావత్ సంతకం చేసి ఉన్న జిపిఎస్ గెజిట్ ను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడంపై ఆంతర్యం ఏమిటని గత ప్రభుత్వం విధానాలను మీరు అనుసరిస్తున్నారా? వాటిని సమర్థిస్తున్నారా? అని ఈ సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రశ్నించింది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ హామీపై సిపిఎస్ ఉద్యోగులంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత సిపిఎస్ రద్దు అంశం పైన, 12వ పి.ఆర్.సి అమలుపైన, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉండే అనేక బకాయిల పైన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారని అందరూ వేచి చూసే తరుణంలో ఎలాంటి చర్చలు, సూచనలు లేకుండా ఇలాంటి గెజిట్ వెలువడడం సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆందోళన కలిగిస్తోందని, తక్షణం కూటమి ప్రభుత్వం ఆ గెజిట్ ను వెనక్కి తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగమైన పాత పెన్షన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లో తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

హోరాహోరీగా హాకీ పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో జరుగుతున్న హాకీ పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. శనివారం పలు జట్ల మధ్య పోటీలు రసవత్తరాన్ని తలపించాయి. పోటీల విజేతల వివరాలను థామస్ పీటర్, టోర్నమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి చాణిక్యరాజ్‌లు వెల్లడించారు. ఆ వివరాలిలావున్నాయి. మహిళల విభాగంలో కేరళ జట్టు పుదుచ్చేరి జట్టుపై 10గోల్స్ తేడాతో అలవోకగా విజయం సాధించింది. అలాగే తమిళనాడు జట్టు తెలంగాణ జట్టుపై 9గోల్స్ తేడాతో సునాయసంగా గెలిచింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ జట్టు కేరళ జట్టుపై 11గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. ఇక పురుషుల విభాగంలో తెలంగాణ జట్టు కర్నాటక జట్టుపై 2గోల్స్ తేడాతో విజయం సాధించింది. అలాగే కేరళ జట్టుపై తమిళనాడు జట్టు 6గోల్స్ తేడాతో గెలిచింది. ఇక పాండిచ్చేరి జట్టుపై ఆంధ్రప్రదేశ్ జట్టు 5గోల్స్ తేడాతో విజయం సాధించింది.

తెలుగుదేశం పార్టీ గేట్లు తెరిస్తే వైసిపి ఖాళీ

ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఎద్దేవా

విశాలాంధ్ర-అట్లూరు : ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల కె కొందరు వైసీపీ పెద్దలు ప్రభుత్వంపై విమర్శలుచేయడం చూస్తుంటే ఓటమితో వైసీపీ నేతల మైండ్ బ్లాక్ అయినట్లుందని అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా ఎ మొఖం పెట్టుకొనిప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య పేర్కొన్నారు. సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరదాలు కట్టుకొని తిరిగి ఇప్పుడు మళ్లీ కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారన్నారు. ఇసుక, ల్యాండ్ ,మైనింగ్ ,లిక్కర్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ గా వైసీపీ ప్రభుత్వం చేసిన దందాలు అంతా ఇంత కాదని, ప్రజలకు ఉచిత ఇసుక ఇవ్వాలన్న చంద్రబాబు ఆకాంక్ష వెలకట్టలేనిదని, గత ప్రభుత్వం లో ఇసుకను పక్క రాష్ట్రాలకు అమ్ముకున్న వైసీపీ నేతలు సిగ్గు లేకుండా కొందరు పెద్దలు మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా దోచుకున్న వైసీపీ నేతలు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం అమ్మ ఒడి గురించి ప్రతిపక్ష నేతలు మాట్లాడడం హేమనీయం అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ వడిఅకౌంట్ల లోకి డబ్బులు వచ్చిందని ఇప్పటికీ ప్రజలు బ్యాంకులచుట్టూ తిరుగుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ గేట్లు తెరిస్తే వైసిపి ఖాళీ కావడం ఖాయమన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు జనసేన నాయకుడు గంగిరెడ్డి,పొత్తపి. నరసింహ,ఈశ్వర్ రెడ్డి, పెంచలయ్య, కాసల. టైలర్ ఐవారయ్య, గోపాల్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తల్లికి వందనం పథకం ప్రతి విద్యార్థికి వర్తింపు చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15000 ఇవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి టిడిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అన్ని ఉచితం అధికారంలోకి వచ్చాక మేము ఇచ్చేందే ఉచితం ఎవరన్న ప్రశ్నిస్తే బెదిరింపు ధోరణి ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వ్యవహార శైలి అని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాక ముందు నీకు నీకు నీకు ఎంతమంది ఉంటే అన్నీ నీకులకు అమ్మకు వందనం వచ్చాక పంగనామం పెట్టారని తీవ్ర స్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికే సూపర్ సిక్స్ లో ఉచిత ఇసుక, అమ్మకు వందనం పథకాలతో వంచన ముందు ముందు ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు వంచనలకు బలి అయ్యే పరిస్థితులే మెండుగా కనబడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసాడు అని జగనన్న పై నీచ రాజకీయం చెయ్యాలి అని చేస్తే కేంద్రం ఆ ఆశలపై నీల్లు పోసే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు కంటే అప్పుటి చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పే ఎక్కుహ అని ఎవరి పరిపాలన బాగుందో ఇప్పుడు ప్రజలకు క్లారిటీగా అర్థతుందన్నారు. సైకో శాడిస్టు అని ఏదేదో మాటలాడి జగనన్న క్యారెక్టర్ దిగజార్చాలి అన్న నీచ సంస్కరం ప్రజలు గమిస్తున్నారన్నారు. మీరు ఏమి హామీ ఇచ్చారో వాటినిజిమ్మిక్కులు లేకుండా ప్రజలకు పథకాలు అందించాల్సిందిగా డిమాండ్ చేశారు.

ఎంపిని కలిసిన జనసేన నాయకుడు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ నాయుడును కడప జనసేన నాయకుడు తుంగ రమణయ్య యర్రగుంట్ల ఏరియాలోని పొట్లగుత్తి లోని నివాసంలో శనివారం ఎంపి కి, శాలువా కప్పి పూలమాలవేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగ రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు శుక్రవారం జిల్లాకు వచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి తో పాటు కడప జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నడం శుభ పరిణామం అన్నారు. జిల్లాలో మంచి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆయనను కోరానన్నారు. కడప ఉక్కు పరిశ్రమకు తమ మద్దతు ఇవ్వాలని జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల ఎంతోమందికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు.

దోమల దండయాత్ర..చర్యలు నామమాత్రం..!

జిల్లాలో దోమలు రాజ్యమేలుతున్నాయి. ఎక్కడబడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు జనం రక్తాన్ని జ్యూస్ లాగా పిల్ చేస్తున్నాయి. కాయిల్స్, లిక్విడ్ వాటిని కనీసం నిద్ర పుచ్చ లేక పోతున్నాయి. ప్రభుత్వము ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వాటికి చీమ కుట్టినట్టైనా అనిపించడంలేదు. ఈ దోమల రాజ్యములో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

విశాలాంధ్ర - జమ్మలమడుగు : గత ప్రభుత్వాలు దోమలపై దండయాత్ర అని ఆర్భాటం చేసినప్పటికీ దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి.దోమలపై దండయాత్ర అని గత ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ ఏం లాభం లేకుండా పోతోంది. వాటి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు ఫ్యాన్లు,దుప్పట్లు, దోమతెరలు, లిక్విడ్,కాయల్స్, మస్కిటో బ్యాట్స్ వంటివి ఉపయోగిస్తున్న వాటి దాడి నుంచి కాపాడుకోవడం పెద్ద కష్టతరంగా మారింది.

ఇది దోమల సీజన్: జూలై, ఆగస్టు, సెప్టెంబర్ దోమలు పునరుత్పత్తికి ఈ మాసం అనువైనది కావడంతో అవి విపరీతంగా వృద్ధి చెందుతాయి.జిల్లా కేంద్రమైన కడప, ప్రొద్దుటూరు,జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, మైదుకూరు,రాజంపేట, రాయచోటి, పులివెందల, బద్వేల్ మున్సిపాల్టీలో దోమలు సైరా విహారం చేస్తున్నాయి.దీంతో ప్రజలు ఆస్పత్రుల్లో బారినపడి వేలకు వేలు ఖర్చు చేసుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది.అన్ని మున్సిపాల్టీల్లో ఆర్టీసీ బస్టాండ్ లో దోమల వ్యాప్తికి నిలయాలుగా మారాయి.

మున్సిపాలిటీలు చేపట్టాల్సిన చర్యలు:
ప్రజలకు రక్షిత మంచినీరు అందజేయాలి. క్లోరినేషన్ చేసిన నీరు సరఫరా అవుతుంది లేదా అని పరిశీలించాలి.పగిలిన నీటి పైపులు మరమ్మత్తులు చేయించాలి.చేతి పంపులు కోళాయిలు చుట్టూ ఎత్తైన ప్లాట్ ఫారం నిర్మించాలి.రోడ్లు అన్ని బహిరంగ ప్రదేశాల్లో చెత్తా చెదారం లేకుండా చూ డాలి. మురుగునీటి కాలువలో దోమలు పెరగకుండా వేస్ట్ ఆయిల్, ఆయిల్ బాల్స్ వేయాలి. మంచి నీరు నిలవ ఉండే చెరువులు బావులు పెద్ద నీటి మడుగులో గంబూసియా చేపలు వదలాలి. వారానికి ఒకసారి పాగింగ్ చేయాలి.మంచి నీటి నిల్వలు ఉన్న చోట అబే ట్ ద్రవణం వేసి దోమల లార్వా లను నాశనం చేయాలి.కాగా మున్సిపాల్టీల్లో 15 రోజులకు ఒకసారి కూడా ఫోకల్ స్ప్రేయిం గ్ చేయడం లేదు.

దోమతెరలు మేలు: దోమకాటు నుంచి రక్షించుకునేందుకు సాంప్రదాయక దోమ తెరలు మేలని వైద్యులు సూచిస్తున్నారు. లిక్విడ్స్, కాయల్స్ వెలిగించడం వంటివి పై చేయడం వల్ల మనుషుల్లో శ్వాసకు సంబంధించిన వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు.

ప్రజలకు అవగాహన పెరగాలి:
(డాక్టర్.వి.కిరణ్ కుమార్)
దోమలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ప్రజలు కూడా పారిశుధ్యంపై అవగాహన పెంచుకుని ఆ మేరకు వ్యవహరించాలి. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం రోడ్లపైకి మురుగు నీరు పోయడం ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దోమలు కుట్టడం వలన మలేరియా టైఫా యిడ్, వైరల్ ఫీవర్ వంటివి విషపూరిత జ్వరాలు వస్తాయి.ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన వాటిని నివారించవచ్చు.

ప్రభుత్వ భూమిలో సూచక బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం తాసిల్దార్ ఏ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండలంలోని గోపగుడి పల్లి. గ్రామం సర్వేనెంబర్ గోపగుడిపల్లి గ్రామం సర్వేనెంబర్ 1472 లో 42. 18 ఎకరాలలో ప్రభుత్వ భూమి ఉందని ఈ భూమిలో కొందరు ఆక్రమణ చేస్తున్నారని తెలియడంతో శనివారం ఆ భూమిలో సూచిక బోర్డు ను ఏర్పాటు చేసినట్టు గ్రామం ఇంచార్జ్ వీఆర్వో నరసింహులు తెలిపారు. ఈ భూమిని ఇంకపై ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారన్నారు గ్రామంలో ఎక్కడైనా వాగులు కుంటలు, వంకలు, స్మశానాలను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రియాజ్. సురేష్.తదితరులు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియోటర్ వద్ద శనివారం సంధర్భంగా టిడిపి బీసీ నాయకులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000మంది పాల్గొన్నారు. వారికి రుచికరమైన భోజనాన్ని అందించారు. పట్టణంలో గత రెండు సంవత్సరాలకు పైగా ప్రతి శనివారం, పౌర్ణమి రోజున చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం నిరాశ్రయులకు, పాదాచారులకు, ప్రయాణీకులకు అన్నదానం ఏర్పాటుచేసి ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూగబోయిన శ్రీనివాసయాదవ్, బంగి శివప్రసాద్, చింతల రాఘవేంద్రా, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, యేసునాధ రెడ్డి, నల్లం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉమ్మడి కడప జిల్లాల కార్యవర్గ సమావేశం

తెలుగు నాడు వైద్య ఉద్యోగులసంఘం ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర -కడప : కడప, అన్నమయ్య జిల్లాల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం రెండు జిల్లాల వైద్య ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర తెలుగు నాడు వైద్య ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ముడియాల శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్రతెలుగు నాడు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి (జనరల్ సెక్రటరీ)శ్రీనివాసా చార్యులు, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ భానుమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని శ్రీనివాస రెడ్డి తెలిపారు. కావున కడప, అన్నమయ్య జిల్లాల నుండి వైద్య ఉద్యోగులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీటింగ్ నందు వైద్య ఉద్యోగులు ఎదుర్కొనే ముఖ్య మైన సమస్యలు అయిన కాంట్రాక్టు ఉద్యోగులరెగ్యులరైజేషన్, ఫీల్డ్ లవెల్ ఉద్యోగులకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయటం,రీ డిప్లాయి మెంట్ అన గా 143/32 జీ ఓ రద్దు చేయాలి అనే విషయాలు చర్చించు ట, మొదటి ఏ యన్ యం, సచివాలయం ఏ యన్ యం, సెకండ్ ఏ యన్ యం సమస్య లు యాప్ లు తగ్గించాలి అనే విషయాలు, జీతాలహెచ్చు, తగ్గు విషయాలు, 11వ పి ఆర్ సి లోటు పాట్లు, డి ఏ లు, 12వ పి ఆర్ సి ఇచ్చేముందు మధ్యాంతర భృతి, 143జీ ఓవలన వైద్య ఉద్యోగులకు జరిగే నష్టాలు మొదటిలైన విషయాలు రాష్ట్ర కార్యవర్గం అనుమతితో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. తదనంతరం కడప, అన్నమయ్య జిల్లాల కార్యవర్గము ను ఎన్నుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ మీటింగ్ కడప ప్రెస్ క్లబ్ జిల్లా ఎస్పీ ఆఫీస్ ఎదురుగా ఉన్న మీటింగ్ హాల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది.

సిమెంటు బల్లలు ఏర్పాటు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1988-89 విద్యాసంవత్సరంలో పదవతరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థుల సౌజన్యంతో పట్టణంలోని పలుచోట్ల సిమెంటు బల్లలు ఏర్పాటు అయ్యాయి. ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్ మెయిన్‌బజార్ క్రాస్ రోడ్డు పూర్వపు విద్యార్థులు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో బస్సుల కోసం వేసి ఉండే ప్రయాణీకులు కూర్చొనేందుకు ఈ బల్లలు ఉపకరిస్తాయని పలువురు పేర్కొంటూ పూర్వపు విద్యార్థులను అభినందించారు.

పెద్ద చెప్పలి శివాలయం కమిటీ చైర్మన్‌గా ఆకుల నాగేంద్ర

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్ద చెప్పాలి గ్రామంలోని వెలిసిన చెన్నకే స్వామి శివాలయం ఆలయ నూతన కమిటీ చైర్మన్ ఆకుల నాగేంద్ర ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు ఆలయ అధ్యక్షునిగా ఆకుల నాగేంద్ర ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులుగా మరో 8 మంది నిమతులయ్యారు సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా మాట్లాడుతూ ఈ గ్రామంలో పురాతనమైన శివాలయాన్ని అభివృద్ధికి అన్ని విధాల నూతన కమిటీలు సహకరించాలన్నారు.అంతకుముందే రాష్ట్ర ఉపాధ్యక్షునికి పూల దండలు శాలువాలతో ఆలయ చైర్మన్ ఆకుల నాగేంద్ర కమిటీ సభ్యులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ సుధాకర్ మైనార్టీ నాయకుడు రఫీ హుస్సేన్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే మానవత సేవలు విస్తృతం

విశాలాంధ్ర-గాలివీడు: మానవతా సంస్థ సభ్యుల సమష్టి కృషితో సామాజిక సేవలు మరింత విస్తృతం చేయడం జరుగు తోందని గాలివీడు మండల చైర్మన్ మాలసాని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం నూతన కార్యవర్గం ఎంపిక చేశారు. మండల అధ్యక్షులుగా మోపూరి మనోహర్ రెడ్డి, కార్యదర్శిగా మంచూరి శంకరయ్య, కార్యవర్గ సభ్యులచే డైరెక్టర్ రామకృష్ణా రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతల దాతృత్వంతో ఎన్నో సేవలు అందించడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ శివారెడ్డి, కోశాధికారి చంగల్ రాజు,,డైరెక్టర్లు సుబ్బారాయుడు, నరసింహులు, దామోదరయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలం రాఘవరాజుపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీకి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు రోడ్డు సౌకర్యం కల్పించారు.శనివారం బత్యాల ఎస్టీ కాలనీల్లో పర్యటించారు.కాలనీ నుండి మెయిన్ రోడ్డులోకి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకురావడంతో బత్యాల స్పందించి మానవతా దృక్పథంతో వెంటనే రోడ్డు పనులు చేపట్టారు.అభివృద్దే లక్ష్యంగా ముందుకు పోతున్నారు.రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల ఎస్టీ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కస్తూరి సుధాకర్,మదుసూధన్ రెడ్డి, జోగినేని మల్లిఖార్జున, నాగార్జున, నిమ్మకాయల మోహన్ రెడ్డి తదితరులు బత్యాల వెంట పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న నేతల గుండెల్లో దడ

- మంత్రి ఆదేశంతో స్వాధీనం చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు - సూచిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల్లో గత వైసిపి ప్రభుత్వంలో అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న నేతల గుండెల్లో దడ పుట్టింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాలతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా మండలాలలో రెవెన్యూ యంత్రాంగాన్ని ఎంతటి వారైనా ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించుకున్న వారి నుంచి తొలగించాలని ఆదేశించారు. దీంతో రెవిన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూములపై డేగ కన్ను పెట్టింది అక్రమంగా ఆక్రమించుకున్న భూములను స్వాధీన పరుచుకుని రెవిన్యూ సూచక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల రెవిన్యూ అధికారులను వెంటపెట్టుకొని మంత్రి భూ అక్రమాలను పరిశీలించారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో భూస్వాములు ధనవంతులు నాయకులు అనేకచోట్ల అక్రమంగా డీకేటి పట్టా భూములు పొందారు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎలాంటి భూమి లేని నిరుపేదలకు డీకేటి పట్టా భూములు అసైన్మెంట్ ద్వారా అందజేస్తారు. అయితే రెవెన్యూ అధికారులపై ఒత్తిడి పెంచి మామూళ్లు ఇచ్చి విలువైన భూములను డీకేటి పట్టాలు పొందారు. రాయచోటి నియోజకవర్గంలో దాదాపు రెండువేల కోట్ల భూదోపిడి జరిగిందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలెక్టర్‌కు లేఖ రాశారు. కలెక్టర్ స్పందించి భూ అక్రమాలపై విచారణకు ఆదేశించారు. కొన్నిచోట్ల నాయకులు బినామీ పేర్లతో డీకేటి పట్టాలు పొందారు. వీటిపై ఎలా స్పందిస్తారు వేసి చూడాల్సి ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆయా మండలాల నాయకులు ఆర్‌టి యాక్ట్ ద్వారా గత ప్రభుత్వంలో అక్రమాలను వెలికి తీసి మంత్రికి తెలియజేస్తున్నారు. అలాగే వివిధ మండలాల్లో జరిగిన హౌసింగ్‌లో జరిగిన అవినీతిని వెలికితీస్తున్నారు. చాలాచోట్ల పక్కా గృహాలు నిర్మించకుండానే బిల్లులు చేసుకున్నారు. పాత ఇండ్లను చూపించి కొత్త ఇండ్ల కింద బిల్లులు పొందారు. ఈ విషయంపై రామాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆర్‌టి యాక్ట్ ద్వారా అడిగారు. దీంతో హౌసింగ్ అధికారుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. నిరుపేదలకు మంజూరు కావలసిన పక్కా గృహాలు గత ప్రభుత్వంలో ఉన్నత వర్గాలకే మంజూరు చేయడం జరిగిందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పక్కా గృహాలపై ఏ విధంగా స్పందిస్తారో ఏ విధంగా చర్యలు తీసుకుంటారు. వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జేబీ హాస్పిటల్లో అత్యాధునిక పద్ధతులలో

కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కీళ్ల మార్పిడులకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినటువంటి ఎఒ ఆధ్వర్యంలో శిక్షణ పొంది ప్రముఖ కీళ్ల మార్పిడి కీహోల్ సర్జన్ డాక్టర్ జహంగీర్ భాషా యూరప్ దేశమైన స్పెయిన్ లో ఏవో సంస్థ తనకు ఆహ్వానం పలికి అందులో ట్రైనింగ్ ఇప్పించి, ప్రావీణ్యం పొందేటట్టు చేసినందుకుగాను డాక్టర్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్కడున్న పరికరాల పద్ధతులు భారతదేశంలో అతి తక్కువ ఆసుపత్రిలో మాత్రమే లభించును అని తెలిపారు.అటువంటి పద్ధతుల చికిత్సలు ఇప్పుడు జేబి హాస్పిటల్లో ప్రారంభించామని వివరించారు.ముఖ్యముగా రివిజన్ ప్రైమరీ కీళ్ల మార్పిడిలో అతి తక్కువ ఎముకను కట్ చేయడం, తక్కువ రక్తస్రావం, తక్కువ ఇన్ఫెక్షన్ రేటు, ఫాస్ట్ రికవరీ తో పేషంట్లను మరల చక్కగా నడిపించడం జరుగును అని తెలిపారు.ఈ ఆపరేషన్లు తమ వద్ద ఉన్న జాన్సన్ అండ్ జాన్సన్ వారి వెలిస్ రోబో ద్వారా సాధ్యపడును అని తెలిపారు.ఇప్పటికే ఆ పద్ధతి ద్వారా ఒకటవ తేదీ నుంచి ఇప్పటివరకు 20 మందికి కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేసి విజయవంతంగా నడిపించడం జరగడం తాముకు చానా ఆనందంగా ఉందని మత్తుమందు డాక్టర్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ జయ భారతి తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉబేదుల్లా డాక్టర్ వెంకటేశ్వరుడు, ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బాలసుబ్రమణ్యంతో పుత్త బాబు

విశాలాంధ్ర- సిద్ధవటం : రాజంపేట నియోజకవర్గ కూటమి ఇంచార్జ్ బాల సుబ్రమణ్యం ఒంటిమిట్ట మండల పర్యటనలో భాగం గా ఉప్పరపల్లి తెలుగుదేశం పార్టీ నేత పుత్త బాబు నియోజకవర్గ ఇంచార్జ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలని ఎన్నికల వాగ్దానం లో ఇచ్చిన హామీలు అమలు చేసి గ్రామ సమస్యలపై దృష్టి సాధించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుగుదేశంపార్టీ నేత బాబు అన్నారు ఎన్నికల వాగ్దానంలో ప్రజలకు గ్రామ సమస్యలపై ఎన్నో హామీలు ఇచ్చామని సమస్యల పరిష్కారం దిశగా చూపాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. గత వైయస్సార్ పార్టీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారి ఆగడాలకు ఎంతో ఇబ్బంది పడ్డామని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనుంది. ప్రాథమిక మరియు యు.పి. పాఠశాలల్లో ఖాళీగా ఉన్నటువంటి అన్ని ఉర్దూ ఎస్జిటి పోస్టులతో పాటు మునిసిపల్ మరియు కార్పొరేషన్ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్నటువంటి ప్రతి ఉర్దూ మరియు ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఈ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) తరపున జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు నజీర్ బాష, ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం, ట్రెజరర్ ఫయాజుర్ రెహమాన్, అన్వర్ బాషా తదితరులు కడప ఎమ్మెల్యే మాధవి ఈ రోజు కలిసి నివేదిక ఇవ్వడం జరిగినది. అదేవిధంగా పదో తరగతి పాఠ్యపుస్తకాలు మారినప్పటికీ, ప్రథమ భాష ఉర్దూ పాఠ్యపుస్తకాన్ని వర్క్ షాప్ నిర్వహించి మన రాష్ట్ర వ్యవహారశైలికి, వాడుక భాషకు, సామర్థ్యాలకు అనుగుణంగా నిష్ణాతులైన భాషా పండితులచే తయారు చేయకుండా , 2007 లో తయారైన ఎన్‌సీఈఆర్‌టీ ఉర్దూ పాఠ్యపుస్తకాన్ని సరఫరా చేసినారు. ఇది ఎంత మాత్రం మనకు ఉపయోగకరమైనటువంటి పాఠ్యపుస్తకం కాదు.

కమలాపురం ప్రజల సమస్యలపై

పర్యటించడం ఆనందకర విషయం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని అంధు కాలనీ. బీడీ కాలనీ. కుమ్మరి వీధి. తో పాటు పలు వార్డులలో కమలాపురం నగర పంచాయతీ ప్రజలు డ్రైనేజ్ సమస్యతో ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిపర్యటించడం ఆనందకర విషయం అని తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా అన్నారు. శనివారం స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పంచాయతీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి కార్య చర్యణ రూపొందించారని వారు అన్నారు వారు అన్నారు డ్రైనేజీ సమస్యతో పాటు పాలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయని వాటిని కూడా ఎమ్మెల్యే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్ యాదవ్ కాపు ప్రచార నాయకుడు దాదిరామయ్య పల్లె రామసుబ్బారెడ్డి ఎల్లారెడ్డి రమణారెడ్డి ఈశ్వర్ రెడ్డి శేషారెడ్డి రామిరెడ్డి సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాణివనంలో కుక్కలను నియంత్రించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికపరిధి రాణివనం ప్రాంతంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధికుక్కలను నియంత్రించాలని ఆ ప్రాంత ప్రజలు పురపాలికఅధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు. విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధికుక్కల కారణంగా వృద్దులు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇళ్లనుంచి బయటకు వెళ్లాలంటేనే కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయోనన్న భయం ఆప్రాంత ప్రజల్లో నెలకొంది. వీధికుక్కల సంచారం పట్టణంలోని అన్నిప్రాంతాల్లో ఉంది. అయినప్పటికీ పురపాలిక అధికారులు వీటినియంత్రణకు చర్యలుతీసుకున్న దాఖలాలులేవు. ప్రజల నుండి పలుదఫాలు విజ్ఞప్తులు వచ్చినప్పటికీ నియంత్రణకు చర్యలు శూన్యమనే చెప్పాలి. ఈ సందర్భంగా రాణివనంప్రాంతానికి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ విచ్చలవిడిగా సంచరిస్తున్నవీధి కుక్కలను నియంత్రించి ఈ ప్రాంత ప్రజలకు వాటి కారణంగాకలుగుతున్న అసౌకర్యాన్ని తొలగించాలని కోరారు.

సుగవాసి ప్రసాద్ బాబుని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు

విశాలాంధ్ర -రాజంపేట: ఉమ్మడి కడప జిల్లా రాయచోటి లో తెలుగుదేశం పార్టీ నాయకులు సుగివాసి ప్రసాద్ బాబు ని వారి కార్యాలములో మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు. సుగువాసి ప్రసాద్ బాబుకి పుష్ప బొకే ఇచ్చి అనంతరం రాజకీయలపై చర్చించుకున్న ఇరువురు నేతలు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, చింతల రామకృష్ణ, నారదాసు రామచంద్ర, మౌళ, పత్తి నారాయణ పాల్గొన్నారు.

ఆపదలోని మహిళకు రక్తదానం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆపదలో ఉన్న మహిళలకు రక్తదానం అందించినట్లు మేఐ హెల్ప్‌యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ రావు తెలిపారు. శనివారం స్థానిక సీఎస్ఐ క్యాంబెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కె.గురుదేవి అనే మహిళకు ఓ నెగిటివ్ రక్తం తక్కువగా ఉండడంతో వారు మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ చైర్మన్ మోరే.లక్ష్మణ్ రావు సంప్రదించారు. ఆయన వెంటనే మై ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అంజన్ కుమార్ చేత ఓ నెగిటివ్ రక్త దానం చేయించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సాయి కిరణ్, వెంకటేష్, సందీప్, పాములేటి పాల్గొన్నారు. రక్తదాత అయినటువంటి అంజన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎవరైనా దాతలు ఉంటే 8297253484, 9182244150, 7997265096 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల:పట్టణంలోని శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. వారాంతపు కార్యక్రమంలో భాగంగా పులివెందుల రాజా కళా నిలయ, వారి చిన్నారుల ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు రాజా డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో సాం స్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కావున పులివెందుల,సమీప గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా సేవా సంస్థ ధ్యేయం

నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసులు, నందకిషోర్ గౌడ్

విశాలాంధ్ర -రాజంపేట: ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా సేవా సంస్థ ముఖ్య ధ్యేయమని జాతీయ నియంత్రణ కమిటీ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి, కడప నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బయ్య, సుబ్బరాయుడు, రాజంపేట మాజీ అధ్యక్షులు అబ్దుల్లా అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జౌళి బజారులో ఉన్నటువంటి సరస్వతి విద్యా మందిరంలో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు సంపాదనే ప్రధానం కాదని, నేటి సమాజంలో యువతకు నైతిక విలువలపై, పర్యావరణం పరిరక్షణపై మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు దాతల సహకారం కూడా వెలకట్టలేనిది అన్నారు. రాజంపేట పట్టణంలో మాజీ అధ్యక్షులు లయన్స్ అబ్దుల్లా ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పాత కమిటీ సభ్యులకు ఘనంగా సత్కరించి మెమెంటో అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు మునుపు మానవతా సేవా సంస్థ అభివృద్ధికి తమ వంతు సహాయంగా యలమంచి శ్రీనివాసులు నాయుడు మరియు వారి కుమారుడు చైతన్య జన్మదినం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కు నూతన కమిటి కార్యదర్శి నంద కిషోర్‌కు రూ.50 వేలు సంస్థకు విరాళం అందించారు.వారిని శాలవాతో ఘనంగా సత్కరించారు.

నూతనకార్యవర్గంఎన్నిక..

మానవతా సేవా సంస్థ అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్ నాయుడు, కార్యదర్శిగా వై. నందకిషోర్ గౌడ్,కోశాధికారిగా రామచంద్ర నాయుడు, సంయుక్త కార్యదర్శిగా కృష్ణమూర్తి,ఈసీ అవేర్నెస్‌గా వెంకటేశ్వర్ రెడ్డి, ఈసీ హెల్త్ సభ్యులుగా నాగరాజు, ఈసీ ఎడ్యుకేషన్ అవేర్నెస్‌గా పిసియన్ మూర్తి,ఈసీ ఎమర్జెన్సీగా సుబ్బరామిరెడ్డి, వీరితోపాటు మరో 9 మందిని అడ్వైజరీ బోర్డు మెంబర్లుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానవతా సేవా సంస్థ అభివృద్ధికి అహర్నిశల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు, హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజర్ పలుకూరి వెంకటరమణ, యూపీ రాయుడు,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించడం సిగ్గుచేటు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: మోదీ ప్రభుత్వం జూన్ 25వ తేదీన రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించాలని నిర్ణయించడం సిగ్గుచేటని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన 25వ తేదీని హత్యా దినంగా పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. మోదీ ప్రకటన చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు అన్న చందంగా ఉందన్నారు. దొంగే దొంగ అంటూ గావుకేకలు పెట్టినట్లుగా ఉందని విమర్శించారు. బయల నుంచి లేదా అంతర్గతంగానీ దేశ భద్రత, సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి ప్రమాదం పొంచివున్నప్పుడు దేశంలో ఎమర్జెన్సీని విధించవచ్చని రాజ్యాంగంలో ఆర్టికల్ 352లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు.1971లో పాకిస్థాన్‌తో యుద్దం కారణంగా మళ్లీ దేశంలో ఆర్టికల్ 352 ప్రకారం ఎమర్జెన్సీని విధించారన్నారు. పరిస్థితులు చక్కబెట్టలేక ఎత్తివేయడం జరిగిందన్నారు. ఈ రెండు సందర్భాలల్లో బయట నుంచి దేశ భద్రతకు ప్రమాదం పొంచి ఉన్న కారణంగా దేశంలోఅత్యవసర పరిస్థితి ఏర్పడిందన్నారు. - దేవిధంగా 1971 లో పాకిస్థాన్ తో యుద్ధం కారణంగా ఎమర్జెన్సీ ప్రకటించబడింది. పరిస్థితి చక్క బడ్డాక ఎమర్జెన్సీ ఎత్తివేయడం జరిగిందన్నారు. అదే విధంగా రాజకీయ, సామాజిక అశాంతి,ఆర్థిక సవాళ్లు, అంతర్గత అలజడి కారణంగా 1975 జూన్ 25న నాటి భారత రాష్ట్రపతి ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ ఎమర్జెన్సీ ప్రకటించారు. 1975 జులై 4న సుప్రీమ్ కోర్టు ఎమర్జెన్సీ నీ సమర్థించిందన్నారు. 1977 జనవరి 18న పరిస్థితులు చక్కబడ్డాక ఇందిరమ్మ ఎన్నికలకు పిలుపు ఇచ్చిందని తెలిపారు. 1977 మార్చిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయి. ఇందిరమ్మ ఓడిపోయింది. జనతా పార్టీ గెలిచిందన్నారు. ఇందిరమ్మ ఓటమిని హుందాగా అంగీకరించి, 1977 మార్చి 21న ఎమర్జెన్సీ నీ ఎత్తివేసి జనతా పార్టీకి అధికారాన్ని అప్పగించిందన్నారు. ఆ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 42 ఎంపీ స్థానాలను గాను 41 ఇందిరా కాంగ్రెస్ గెలిచింది. దీనిని బట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎమర్జెన్సీ కి బ్రహ్మారథం పట్టినట్లు అర్థమవుతుందన్నారు.ఐటీ, ఈడి, సీబీఐ, ఎన్ఐఏ, ఎలక్షన్ కమీషన్, మీడియా, న్యాయ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని, మోడి ప్రభుత్వం ప్రతి రోజూ రాజ్యాంగాన్ని హత్య చేస్తోందని దుయ్యబట్టారు. ఆ ప్రకారంగా చూస్తే మోడీ పాలనలో జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రతి రోజును రాజ్యాంగ హత్యా దినంగా/సంవిధాన్ హత్యా దివస్ గా ప్రకటించాల్సి వస్తుందని వెల్లడించారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయడం హర్షణీయం

విశాలాంధ్ర-గాలివీడు:తెలుగుదేశం ప్రభుత్వం అధికారకం అధికారం లోకి వచ్చిన నెల రోజులు లోపే గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయడం హర్ష నీయమని పూలికుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శని వారం మండల కేంద్రంలో పలు వురు టిడిపి నాయకులతో కలిసి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేయకుండా నిర్వీర్యం చేశారన్నారు.ప్రస్తుత ప్రభు త్వంలో గ్రామపంచాయతీలకు పెద్దపీట వేసి నిధులను విడుదల చేయడమే కాకుండా పంచాయతీల అభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియో జకవర్గం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధికి నాంది పలుకుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భద్రప్ప నాయుడు, మహమ్మద్ రఫీ,టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, రామ్మోహన్ నాయుడు, రమణారెడ్డి, కదిరెడ్డి నాయుడు, మహేశ్వర్ రెడ్డి, రామానుజులు రెడ్డి, ఆనంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రజాల ప్రదర్శనకు ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేటకు చెందిన ప్రముఖ ఇంద్రజాల ప్రదర్శకులు జాదూరత్న అవార్డు గ్రహీత ఆద్వర్యంలో గుంటూరు లో ఈనెల 14 వ తేదీన ఇంద్రజాల మహొత్సవం అమరావతి ఫెస్టివల్ లో ఇంద్రజాల ప్రదర్శనలో పాల్గొనేందుకు రాజంపేట ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు 11 మంది పాల్గొంటున్నారని స్కూల్ కరస్పాండెంట్ నంద కిషోర్ తెలిపారు. జూనియర్ విభాగంలో తమ విద్యార్థులకు యు పి రాయుడు గారు దాదాపు 50 అంశాలను విద్యార్థులకు పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం సంతోషమని స్కూల్ తరపున రాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ పై అవగాహనతో కూడిన టెక్నిక్ నేర్పించాలని ఇంద్రజాల ప్రదర్శనలో రాబోవు రోజుల్లొ మరింతమంది తయారు కావాలనే లక్ష్యంతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఇటువంటి కళలను ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యం వారికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు యు పి రాయుడు గారు ధన్యవాదాలు ఒక ప్రకటన లో తెలిపారు.

హజ్ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిపుల్లా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాబోయే 2025 సంవత్సరంలో హజ్ యత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తామని కడప మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిఫుల్లా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన హజ్ యాత్రికులు తాము ఎదుర్కొన్న సమస్యలను సోషల్ మీడియా ద్వారా వైరల్ చేయడంతో తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి హజ్ యాత్రకు వెళ్లినవారు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో హజ్ యాత్రకు వెళ్లే వారికి సబ్సిడీ ఇవ్వడం జరిగిందని, హజ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ప్రభుత్వం తరఫున ప్రత్యేకమైన ఒక టీం ను ఏర్పాటు చేసి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారికి కడప నుంచి వెళ్లే విధంగా దాదాపు 29 కోట్ల రూపాయలతో హజ్ భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. హజ్ భవనాన్ని కేవలం టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిందనే కారణంతోనే అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి హజ్ భవనాన్ని నిరుపయోగం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం 2025నుంచి లక్ష రూపాయలు సబ్సిడీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఉండే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

సీఎం రమేష్‌తో డాక్టర్ కుంచం బేటీ

విశాలాంధ్ర-పులివెందుల: అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్‌తో రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి బేటీ అయ్యారు. సీఎం రమేష్ పార్లమెంటు సభ్యుడిగా విజయం సాధించిన అనంతరం ఆయన తొలిసారిగా స్వగ్రామం పొట్లదుర్తికి విచ్చేసిన విషయం తెలిసింది. ఈ సందర్భంగా సీఎం రమేష్‌ను కుంచం వెంక టసుబ్బారెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాయల సీమ సమస్యలపై చర్చించారు. సాగునీటి ప్రాజెక్టులు, ముఖ్యంగా రాష్ట్ర విభజన సందర్భంగా రాయలసీమ అభివృద్ధికి బుందేల్‌కండ్ తరహాలో రావాల్సిన ప్రత్యేక ప్యాకేజ గురించి పార్లమెంటులో చర్చించి ఆ మేరకు అమలయ్యేలా చూడాలని రమేష్‌ను కోరినట్లు కుంచం ఈ సందర్భంగా వెల్లడించారు.

బస్సు మోటారు బైకు ఢీ..బైకు దగ్ధం, వ్యక్తికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం ఇనగలూరు సమీపంలోని మొగమూరు వాగు వద్ద ఆర్టీసీ బస్సు ఓ మోటారు బైకు ఢీకొన్న సంఘటనలో బైకు దగ్గమైంది. ఇదే ఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. కడప జిల్లా తొండూరు మండలంలోని పులివెందుల - ముద్దనూరు రహదారిపై శనివారం ఆర్టీసీ బస్సును ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలున్నాయి. తొండూరు మండలం టీ తుమ్మలపల్లె గ్రామానికి చెందిన బండి బాబుల్ రెడ్డి శనివారం ఉదయం స్వగ్రామానికి నుంచి అవసర నిమిత్తం తోండూరు వైపుగా వెళ్తున్న క్రమంలో ఇనగలూరు బ్రిడ్జి వద్దకు రాగానే ముద్దునూరు వైపు నుంచి పులివెందుల ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న క్రమంలోబస్సును గమనించక ద్విచక్ర వాహనం ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింద్నిస్థానికులు 108 వాహనాన్ని సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రున్ని పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలములోని దిగువపల్లి పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక నిల్వ ఉన్నట్లు తహసీల్దార్ లక్ష్మి నాయిక్, ఎస్ఐ చలపతికి సమాచారం రావడం తో శుక్రవారం రాత్రి ఇసుక నిల్వ ఉన్న స్థలానికి వెళ్లి 25 ట్రాక్టర్ ల ఇసుక సిజ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దిగువపల్లి రెవిన్యూ గ్రామపరిది సర్వే నెంబర్ 287పెద్ద నల్లగుట్ట, అజనేయ స్వామి దేవాలయం సమీపంలో ఇసుక నిల్వలు ఉంచి నట్లు వారు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత ఇసుకను రిచ్చిలా వద్దనుండి తోలు కోవచ్చుని అయితే స్థానికంగా అక్రంగా తొలితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో డి టీ రవీంద్ర నాయక్, ఆర్ ఐ రమేష్, వి ఆర్ ఓ ఫక్రుద్దీన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాలపై రాజకీయ వేధింపులు ఆపాలి

పాలకులు కక్ష సాధింపు మానుకోవాలి

వైసీపీ ప్రభుత్వం కుప్పకూలింది..మీకు అదే గతి పడుతుంది

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో ఆశాల కార్యకర్తల పై రాజకీయ నాయకులు చేస్తున్న వేధింపులను తక్షణం నివారించాలని జిల్లా ఉన్నతాధికారులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యు మరియమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ బి శాంతమ్మ, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు పి.చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవకముందే జిల్లాలో చిరుద్యోగులైన ఆశా కార్యకర్తలను ఉద్యోగాల నుండి తొలగిస్తామని, మీకై మీరే చాలించుకోవాలని లేదంటే మేమే తొలగిస్తామని గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులు, గ్రామ సర్పంచులు అధికార పార్టీ నేతలు ఆశాలను బెదిరిస్తూ తప్పుడు కంప్లైంట్లు చేస్తున్నారని అన్నారు. ఆ పార్టీ అధికారంలోకొస్తే వాళ్ళు ఈ పార్టీ అధికారంలో కొస్తే వీళ్లు చిరు ఉద్యోగులపైన వేధింపులు చేయడం మీరు తప్పుకోండి మావారిని నియమించుకుంటాం అధికార పార్టీ నాయకులు ఆశలను బెదిరించడం జిల్లాలో జరుగుతుందన్నారు. ఆశా కార్యకర్తలపై జులుం ప్రదర్శిస్తున్న రాజకీయ నాయకులు వేధింపులు మానుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తా ఉన్నాం మీవారు అనేవారు కరోనా కాలంలో ఎక్కడికి పోయారని ప్రశ్నిస్తూ ఉన్నాము. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి పని చేసిన ఆశా కార్యకర్తలను తొలగించాలనుకోవడం సరైనటువంటిది కాదని మూర్ఖత్వమని అన్నారు. తక్కువ వేతనం తీసుకొను 24 గంటలు గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు గ్రామాలలో, పట్టణాలలో పనిచేసేటువంటి వారు ఎవరైనా వైద్య ఆరోగ్యశాఖలో ఉన్నారంటే ఆశా కార్యకర్తలేనని అన్నారు.చిరుద్యోగులైన ఆశాలకు ఎలాంటి సెలవులు లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కక్ష సాదింపు ప్రభుత్వాన్ని పడగొట్టండి ప్రజల సంక్షేమం కోసం మాకు అధికారం ఇవ్వండి అని కోరిన ఎన్డీఏ కూటమి నేతలు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు చేస్తున్నది కక్ష సాధింపు కాదాని ప్రశ్నించారు. ఆశాల పైన తప్పుడు కంప్లైంట్ ఇచ్చి ఆశాలను బెదిరిస్తున్న రాజకీయ నాయకుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా ఆశాలను తొలగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ధర్నాలు, నిరాహార దీక్షలు, సామూహిక నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేసి గత ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాల కు ఏ విధంగా అయితే కార్మికులు బుద్ధి చెప్పారో అదే పరిణామాన్ని ప్రస్తుత పాలకులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సి అమ్ములు, జిల్లా నాయకురాలు నారాయణమ్మలు పాల్గొన్నారు.

ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రస్థాయి

విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు జయప్రదం చేయండి -ఏఐటీయూసీ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలోని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ ఏఐటీయూసీ ఆధ్వర్యం లో శనివారంమున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మి కుల సమావేశం నిర్వహిం చడం జరిగింది,జులై నెల. 24, 25, 26 తేదీలలో అన్నమయ్య జిల్లా మదనపల్లి హార్సిలీ హిల్స్ లో జరగనున్న ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని, ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్య దర్శి ఇర్ల నాగేష్, కార్మికులకు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మున్సిపల్ రంగంలోని పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగాలలో ఉద్యోగులు, కార్మికులను చైతన్యం చేయడానికి ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ వర్కర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఎంపిక చేసిన కార్మికవర్గ ప్రతినిధులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని, అనంతరం శిక్షణ పొందిన ప్రతినిధులు ఆయా జిల్లాలలో మున్సిపల్ కార్మికులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.ఈ శిక్షణా తరగతులు మున్సిపల్ కార్మికుల విధి నిర్వహణ, సమస్యల పరిష్కారం కోసం ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మున్సిపల్ రంగంలో వస్తున్న మౌలిక మార్పుల పట్ల మున్సిపల్ కార్మికులకు అవగాహన కలిగించడానికి రాష్ట్ర నాయకత్వం ఈ శిక్షణా తరగతులు రూపొందించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు జెవి రమణ నరసింహులు ఆదినారాయణ ప్రసాద్ పెంచలయ్య నరసయ్య హరి వెంకటేష్ గోపి శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు.

అధికారులకు సెలవులు విద్యార్థులకు తరగతులు

విద్యార్థుల స్వేచ్ఛ, సృజనాత్మకత, కార్పొరేట్ కళాశాల ర్యాంకులు పెట్టుబడి

ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని ఆర్ఐఓ కార్యాలయం ఎదుట శనివారం సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల వలరాజు మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రధా నంగా నారాయణ శ్రీ చైతన్య, గాయత్రి ,ప్రైవేట్ కళాశాలలో మొత్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు దినాల్లో తరగతులు నిర్వహించడం, విద్యార్థి హక్కులను కాలరాయడమేనన్నారు. అదేవిధంగా కార్పొరేట్ ప్రవేట్ కళాశాలలు విద్యార్థుల సృజనాత్మకత, స్వేచ్ఛతో ర్యాంకుల కు పెట్టుబడిగా పెడుతున్నారు, పరీక్షల పేరుతో విద్యార్థులను మర యంత్రాలుగా మార్చి ఒత్తిడి పెంచడం ద్వారా విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. చదువు పేరిట విజ్ఞానం పేరిట వ్యాపార దందా నడుపుతూ కనీసం సెలవు దినాలు కూడా ప్రకటించకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆయా కళాశాలపైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని అన్నారు. అనంతరం ఆర్ఐఓకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు అకిరానంద్, తేజ,చంద్ర, మస్తాన్,రాజేష్, అశోక్,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కటిక బజారులో అభివృద్ధి పనులు !

మురుగుకాలువలకు రూ. 5. 39లక్షలు..కుడా నిధులతో సీసీ రోడ్లు

ఎమ్మెల్యే 'ఆది' చొరవతో పనులు..ట్యాంకర్లతో మురుగునీరు తొలగింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధి వలసపల్లె రస్తా కటికబజారు ప్రాంతంలో ఊటనీటి సమస్యకు పరిష్కారంలో భాగంగా రూ. 5. 39లక్షలతో మురుగుకాలువల నిర్మాణానికి మున్సిపల్ యంత్రాంగం టెండర్లను ఆహ్వానించేందుకు రంగం సిద్ధమైంది. స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఆదేశానుసారం ఈ ప్రాంత ప్రజల సౌకర్యానికి మార్గం సుగుమం అయింది. ఇటీవల విశాలాంధ్ర దినపత్రికలో ఈ ప్రాంత సమస్యలపై వరుస కథనాలు రావడం, ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి జోక్యం మేరకు అభివృద్ధి పనులకు శ్రీకారం జరిగింది. మురుగు కాలువల నిర్మానానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిదులు రూ. 5. 39లక్షలు వెచ్చించనున్నారు. ఈ పనులకు సంబందించి రెండుమూడు రోజుల్లో టెండర్లనుపిలువనున్నారు. అలాగే ఇక్కడ సిసిరోడ్లు ఏర్పాటుచేసేందుకు కడపఅర్బన్‌డెవలప్‌మెంట్ అథారిట (కుడా) నిధులను ఖర్చు చేయనున్నారు. ప్రస్తుతం కటికబజారులోని మురుగు

నీటిని ట్యాంకర్ల ద్వారా తొలగించేపనులను పురపాలికయంత్రాంగం చేపట్టింది. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఇక్కడి సమస్యలకు స్థానిక ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి చొరవతో పరిష్కారంలభించనుండడం పట్లఆ ప్రాంతవాసులు హర్షంవ్యక్తం చేస్తున్నారు.